# నేడే శ్రీవారి శోభనగిరి ప్రదక్షణ



ఆగిరిపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త.. ఈ శోభనాచల వ్యాఖ్య లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవం కృత్తికా దీపోత్సవంలో భాగంగా బుధవారం శ్రీవారి శోభనగిరి ప్రదక్షణ నిర్వహించబడు నని ఆలయ కార్యనిర్వహణాధికారి సాయి తెలిపారు. భోగభాగ్యాలు, దీర్ఘాయువును ప్రసాదించే ఈ ప్రదక్షిణలు సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ జరుగును. ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహ సుదర్శన మూలమంత్ర శాంతి హెూమం నిర్వహించబడును. సాయంత్రం స్వామి వార్లకు విశేష అర్చన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారి అష్టోత్తర శత రజిత పుష్పార్చన నిత్య హెూమములు నిర్వహించబడును.

# డైరెక్టర్ పదవి నాకు అవసరం లేదు...!!!

## అసంతృప్తితో రగులుతున్న ఉండి జనసేనాని జుత్తిగ నాగరాజు



ఉండి, నవంబరు 12, ప్రభాతవార్త : నియోజకవర్గస్థాయి నాయకుడిగా పేరుగాంచాను, గ్రామ గ్రామాన క్యాడర్ ను పెట్టి జనసేన పార్టీని అభివృద్ధి చేశాను. జనసేన తరుపున ఉండి ఎమ్మెల్యే సీటు వస్తుందని ఆశించాను, కూటమి సర్దుబాటులో భాగంగా తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలుపుకు విశేషంగా కృషి చేశాను. అయితే సామాన్య కార్యకర్తకు ఇవ్వాల్సిన కార్పొరేషన్ డైరెక్టర్ పదవి నాకు కేటాయించి నన్ను అవమానపరిచారు. ఈ పదవి నాకు అవసరం లేదు. తాడోపేడో అధిష్టానం వద్ద తేల్చుకుంటాను అంటూ... ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ జుత్తిగ నాగరాజు నిప్పులు చెరిగారు. శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నాగరాజు ఎంపిక చేస్తూ జాబితాలు విడుదల చేయడంతో ఆయన ఆగ్రహంతో ఊగిపోయారు. నియోజకవర్గ స్థాయి నాయకుడు అయిన నన్ను ఒక కులానికి పరిమితం చేస్తూ డైరెక్టర్ గా ఎంపిక చేయటానికి నాగరాజు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త ప్రతినిధులతో మాట్లాడారు. సొంత వ్యాపారాలు వదులుకొని పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను నమ్మి జనసేన అభివృద్ధి కోసం పని చేస్తే తనను ఒక కులానికి చెందిన కార్పొరేషన్ డైరెక్టర్ గా పరిమితం చేయటం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా జనసేన పార్టీ ఇన్ చార్జితో మాట్లాడానని, తనకు కేటాయించిన పదవిని తిరస్కరిస్తున్నానని ఆయన ప్రభాతవార్తకు స్పష్టం చేశారు. తాడోపేడో అధిష్టానం వద్దే తేల్చుకుంటానని జుత్తిగ నాగరాజు ఆవేదన చెందారు. ప్రస్తుతం తనకు కేటాయించిన శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని తిరస్కరిస్తున్నట్లు జిల్లా పార్టీ ఇన్చార్జికి సైతం చెప్పానని నాగరాజు వివరించారు. దీనిపై కూటమి ప్రభుత్వం పునరా ఆలోచన చేసి తనకు తగిన గౌరవం, ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తనకు జరిగిన అవమానం పట్ల తన అభిమానులు పార్టీ శ్రేణులు అసంతృప్తితో ఉన్నారని ఆయన చెప్పారు. అయితే వారందరినీ వారిస్తూ పార్టీ శ్రేయస్సు కోసం మనమంతా ముందుకు సాగాలని తనకు కేటాయించిన డైరెక్టర్ పదవిని సున్నితంగా తిరస్కరించి అధిష్టాన నిర్ణయానికి కట్టుబడుతూ పని చేద్దామని చెప్పినట్లు నాగరాజు వివరించారు. ఇది ఇలా ఉండగా నాగరాజు ఆశించిన విధంగా ఉన్నత పదవిను ఇస్తారో.. లేక డైరెక్టర్ పదవితో సరిపెట్టుకోమంటారో తెలియాలంటే వేచి చూడాల్సిందే....!!!!???

# ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా మాల్యాద్రి



కైకలూరు నవంబర్ 12(ప్రభాతవార్త) : కష్ట సమయంలో కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ అన్ని తానే నడిపించి పదవులకు దూరంగా, కార్యకర్తలకు దగ్గరగా ఉంటూ పార్టీని కాపాడినటువంటి యువ నాయకులు,తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. దీంతో కైకలూరు సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మాల్యాద్రికి అభినందనల మోత మోగించారు. మాల్యాద్రికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## జె. సి. రాహుల్ కుమార్ రెడ్డిని కలిసిన ట్రైనీ సివిల్ సర్వీస్ అధికార్లు



భీమవరం నవంబర్ 12 ప్రభాతవార్త :సివిల్ సర్వీసెస్ కు ఎంపికై "ఫీల్డ్ స్టడీ, రీసెర్చ్ ప్రోగ్రాం"లోలి భాగంగా పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించిన పది మంది ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు మంగళవారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ చాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి క్షేత్రస్థాయిలో పలు విషయాలపై అవగాహన ఏర్పరచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నైసర్గిక స్వరూపం, విస్తీర్ణం, మండలాలు, జనాభా, ప్రధాన పంటలు సాగు, వివిధ శాఖలలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గురించి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శిక్షణ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంలో శిక్షణలో భాగంగా జిల్లాకు వచ్చిన ట్రైనీ సివిల్ సర్వీస్ అధికారులు ముస్సోరీ ట్రైనింగ్ సెంటర్ నందు నేర్చుకున్న విషయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ తో ముచ్చటించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకోవడంతో పాటు, క్షేత్రస్థాయి విషయాలపై పూర్తి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని, అప్పుడే ప్రజలకు మేలైన సర్వీసులను అందజేయగలుగుతామని ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి శిక్షణ అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో శిక్షణాధికారుల బృందం నోడల్ అధికారి మరియు భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# డా.సాకకు గ్లోబల్ స్టార్ అవార్డు



పెనుమంట్ర, నవంబర్-12, ప్రభాతవార్త: మదర్ థెరీస్సా సేవా వారసుడు డా.సాక రాజుకు గ్లోబల్ స్టార్ అవార్డు వరించింది. మనం ఫౌండేషన్, ఆధ్వర్యంలో ఈనెల 14న బాలల దినోత్సవం మరియు చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఫౌండర్, చైర్మన్ డా.కె.చక్రవర్తి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో పలు సేవలందిస్తున్న సంఘ సంస్కర్తలకు అవార్డులను ప్రధానం చేయనున్నారు. ఈ వేడుకలను తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో నిర్వహించి ప్రముఖుల చేతుల మీదుగా అవార్డులను అందజేయనున్నారు. నెగ్గిపూడికి చెందిన మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్, వ్యవస్థాపకులు గత 20 సంవత్సరాలు పైబడి ఎయిడ్స్ రోగులకు, వయోవృద్ధులకు, వికలాంగులకు, నిరుపేద విద్యార్థి విద్యార్థినులకు, వన్య ప్రాణులకు, పర్యావరణ పరిరక్షణ సంబంధించి, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వాళ్ళకి రక్తదానం చేయడం పట్ల జాతీయ అంతర్జాతీయ అవార్డు గ్రహీత డా. సాక రాజుకి గ్లోబల్ స్టార్ అవార్డును కొరియర్ ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా అవార్డును అందించారు. అనివార్య కారణాలవల్ల అవార్డు కొరకు హైదరాబాదు వెళ్లలేనందున రాజుకి గ్లోబల్ స్టార్ అవార్డు రావడం పట్ల మమతా స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షుడు భారత సేవా రత్న అవార్డు గ్రహీత కోరుకొండ జ్ఞాన సుందర్రావు(జాన్) మదర్ థెరిస్సా హెల్పింగ్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీతలు, కర్రి మురళి శ్రీనివాసరెడ్డి, నక్క నరేష్ కుమార్, మానవతావాది కాకోల్లు జైహింద్ కుమార్, సిర్ల శ్రీనివాస్ రెడ్డి, సత్తి విష్ణుకుమార్ రెడ్డి, వెలగల అమ్మిరెడ్డి,పెదపాటి సురేష్ బాబు, సంధి వసంతరావు తదితరులు అభినందనలు తెలియజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ ఈ గ్లోబల్ స్టార్ అవార్డుకి నన్ను ఎంపిక చేసి నన్ను ఎంతగానో ప్రోత్సహించి ఈ అవార్డును నాకు అందించిన మనం ఫౌండేషన్ అధినేత డాక్టర్ కె చక్రవర్తికి, పాదదాసుడనై ఉంటానని రాజు తన మనసులోని మాట తెలియజేశారు.

# మార్చి 01వ తేదీన శ్రీ పోలేరమ్మ జాతర



పెనుమంట్ర, నవంబర్-12, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర రానున్న సంవత్సరం మార్చి-01వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు జాతర అధ్యక్షులు కోణాల కామేశ్వర్ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలో భాగంగా 01వ తేదీ అమ్మవారి ఊరేగింపు, 02వ తేదీ అమ్మవారికి నైవేద్యములు, సరిమార్లు, కుంభాలు, 03వ తేదీ పోలేరు పుట్టింటి నుండి అత్తారింటికి పంపించుటకు ముహూర్తాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పురోహితులు వడగం విజయ్ కుమార్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుపై దాడి, వ్యక్తి అరెస్ట్



పెనుమంట్ర, నవంబర్-12, ప్రభాతవార్త: మండలంలోని మాముదూరులో బెల్టు షాపుపై దాడి చేసి వాసంశెట్టి రాంబాబు అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి ఏడు మద్యం సీసాల స్వాధీనం చేసుకున్నట్లు తణుకు ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేది లేదని, కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ దాడులలో సబ్ -ఇన్స్పెక్టర్లు బి లక్ష్మి , ఆర్ మధుబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ



అత్తిలి - నవంబర్ 12 ( ప్రభాత వార్త ): అత్తిలి మండల పరిషత్ కార్యాలయం లో మండల అధికారులకు,గ్రామ పంచాయితీ కార్యదర్శుల కు,డిజిటల్ అసిస్టెంట్ లకు, డి ఈ ఓల కు, వి ఓ లకు,,వి ఓ ఏ లకు, ఒక రోజు శిక్షణ అత్తిలి మండల పరిషత్ కార్యాలయం లో మండల అధికారులకు,గ్రామ పంచాయితీ కార్యదర్శుల కు,డిజిటల్ అసిస్టెంట్ లకు, డి ఈ ఓల కు, వి ఓ లకు,,వి ఓ ఏ లకు, ఒక రోజు శిక్షణ జిపిడిపి పై ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో, విస్తరణ అధికారి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానవతా చే దంత వైద్య శిబిరం .



అత్తిలి - నవంబర్ 12 ( ప్రభాత వార్త ):అత్తిలి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కొమ్మర గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం భీమవరం విష్ణు డెంటల్ కాలేజీ,హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించారు.జిల్లా మానవతా హెల్త్ కన్వీనర్ కర్రి నరేంద్రరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు . గ్రామీణ ప్రజలు ,నిరుపేదలు ఈ దంత వైద్య శిబిరంలో ఉచిత సేవలు ఉపయోగించుకుని దంతాలకు సంబంధించిన పరీక్షలు, మందులు వైద్యం ఉచితంగా పొందవచ్చని అత్తిలి మండలం మానవతా సంస్థ చైర్మన్ ఆనాల ఆదినారాయణ రావు అన్నారు భీమవరం విష్ణు డెంటల్ కాలేజ్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చైతన్య ఆధ్వర్యంలో వైద్యుల బృందం పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు, మందులు పేషంట్లకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమానవత రీజియన్ చైర్మన్ బాణాల శ్రీనివాసరావు ,అత్తిలి మానవత మండల అధ్యక్షుడు ముదునూరి బాలకృష్ణ రాజు, బోడపాటి సూర్య చంద్ర రావు, తోట సుబ్బారావు, కోరిపల్లి హరి ,కుక్కల వెంకటరామారావు, అల్లబాని అప్పారావు , తదితర మానవతా సభ్యులు పాల్గొన్నారు. సుమారు 150 మంది ఈ శిబిరం ద్వారా వైద్య సేవలు పొందారు.

## 14 న పెన్షనర్ల సమావేశం .

అత్తిలి - నవంబర్ 12 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల రిటైర్డ్ ఎంప్లాయిస్ అస్సోసియేషన్ సమావేశం ఈ నెల 14 న జరుగుతుందని మండల సంఘం అధ్యక్షుడు పమ్మి గోపాల కృష్ణ మూర్తి తెలిపారు . 2010 ఫిబ్రవరి నుండి 2013 సెప్టెంబర్ మధ్య కాలం లో రిటైర్ అయిన ఉద్యోగులు అందరూ కమ్యూటేషన్ సొమ్ము రికవరీ నిలుపుదల చేయవలసింది గా కోరుచూ కోర్ట్ యందు పిటిషన్ ఫైల్ చేయాల్సిఉందనితెలిపారు. ఇప్పటికే కొంతమంది పెన్షనర్లు కోర్ట్ కు వెళ్లి అనుకూలమైన తీర్పు పొందారని తెలిపారు. పై కాలంలో రిటైర్ అయిన పెన్షనర్లు అందరూ సమావేశం కు రావాలని కోరారు. వారు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీ 2 జీరాక్స్ కాపీలు, పెన్షన్ కమ్యూటేషన్ చెల్లిపులకు సంబందించిన వివరాలుగాల జిరాక్స్ కాపీస్ 2. మరియు కోర్ట్ఫీ ఖర్చులు తీసుకురావాలని కోరారు. అందరూ కలిసి ఫైల్ చేస్తే ఖర్చులు తగ్గుతాయన్నారు.

# పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై కార్యశాల



పెనుమంట్ర, నవంబర్-12, ప్రభాతవార్త: మండల కేంద్రం పెనుమంట్ర మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై 2025- 26 కు గాను మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, 18 ద్వాక్రా వివోఏలకు ఇంచార్జ్ ఎంపీడీవో శర్మ మంగళవారం కార్యశాల నిర్వహించారు. ఈ కార్యశాలకు పరిశీలకులుగా శ్రీనివాసరావు (కన్సల్టెంట్, ఎన్ ఐ ఆర్ డి పి ఆర్) విజయవాడ, జి రమణ (డిప్యూటీ డైరెక్టర్ ఏపీఎస్ ఐ ఆర్ డి పి ఆర్ హాజరై పై సూచనలు చేశారు.

## దొంగతనం చేసిన నిందితుడు అరెస్ట్.

అత్తిలి - నవంబర్ 12 ( ప్రభాత వార్త ):అత్తిలి పోలీస్ స్టేషన్ లో ఒక కేసులో నిందితుడు అయిన ఖండవల్లి సీతారాముడు ను సోమవారం రాత్రి అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఐదున్నర కాసుల బంగారం, 275 గ్రాములు వెండిని రికవరీ చేసినట్లు ఎస్ ఐ పి. ప్రేమ రాజు తెలిపారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం తణుకు కోర్టు లో హాజరు పరిచినట్లు తెలిపారు.

## విద్యార్థులకు పుస్తకాలు ,పెన్సిల్ బహుకరణ



ప్రభాతవార్త కొయ్యలగూడెం నవంబర్ 12: చదువుకు శరీరంలో ఉన్న అందత్వం అడ్డు కాదని, చెప్పడానికి నిదర్శనం వికలాంగ విద్యార్థులె నని మానవతా సంస్థ అధ్యక్షులు మాటూరి సుధీర్ పేర్కొన్నారు. మండల కేంద్రం కొయ్యలగూడెం పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న భవిత వికలాంగుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న , వికలాంగ విద్యార్థులకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో మూడు వేల రూపాయల విలువ గల పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, పలకలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కంభంపాటి. సాయి కృష్ణ, ముప్పనపల్లి వెంకటేశ్వరరావు, ఎం. ఉమామహేశ్వరరావు, మట్టే .శ్రీను, నక్క, బాబి, వి ఎస్ ఎన్ స్వామి, మందపాటి .రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

ప్రభాత వార్త ఏలూరు : సిసి రోడ్ల నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని, పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టి, పర్యవేక్షించని అధికారులపై చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. పెదవేగి మండలం రాయన్నపాలెంలో సిసి రోడ్డు పనులను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్, రోడ్డు వెడల్పు, తదితర అంశాలను దగ్గరుండి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధిలో భాగంగా గ్రామాలలో లింక్ రోడ్లను సిసి రోడ్లను నిర్మిస్తున్నదన్నారు. రోడ్డు నిర్మాణ పనులను ప్రజల నుండి ఫిర్యాదులు రాకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, పనులను సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించాలన్నారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్, తదితర అంశాలను పంచాయతీరాజ్, డ్వామా అధికారులు కలెక్టర్ కు తెలియజేయగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ రమణమూర్తి, డీఈ శ్రీనివాసరావు, ఏ ఈ మురళి, ఎంపిడిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుపై పోలీసులు దాడి

## - వైన్ షాప్ పక్కన బెల్ట్ షాపు తొలగింపు -వార్తకు స్పందన




చాట్రాయి,నవంబర్ 12, ప్రభాతవార్త : వైన్ షాప్ పక్కనే బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నారు అంటూ ప్రభాతవార్త శీర్షిక ప్రచురించడంతో చాట్రాయి ఎస్.ఐ రామకృష్ణ స్పందించారు. వైన్ షాప్ పక్కనే క్లాత్ కట్టి లోపల సిట్టింగ్ ఏర్పాటు చేయడం చూసి పోలీసులు తక్షణమే ఖాళీ చేయాలని మెరుపు దాడి చేశారు. అప్పటికే షాపులో నలుగురు వ్యక్తులు మద్యం సేవిస్తుండగా వారిని అదుపులో%ఎఆ% తీసుకున్నందుకు పోలీసులు ప్రయత్నించగా షాపు యజమాని మమ్మల్ని ఇక్కడ కూర్చోమని చెప్పారని ఆయన కూడా అదుపులోకి తీసుకోవాలంటూ పట్టుపట్టారు. షాపు నిర్వాహకులు నిత్యం సిట్టింగ్ నిర్వహిస్తున్నారని అదేవిధంగా తాము కూడా కూర్చున్నామని షాపు యజమాని పైనే చర్యలు తీసుకోవాలంటూ పట్టుబట్టారు. దీంతో షాపులో పనిచేసే వ్యక్తిని కూడా పోలీసులు స్టేషన్ కు తీసుకెళ్లారు. బెల్ట్ షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పుమని మరోసారి నిర్వహిస్తున్నట్లు సమాచారం వచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. షాపు యజమాని మాత్రం భారీ ఎత్తున సిట్టింగ్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

# బాలింతలకు పండ్లు, మందులు పంపిణీ



పోడూరు, నవంబర్-12, ప్రభాతవార్త: ఆచంట మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బేబీ జవ్వాది జ్యోతిర్మయి, నల్లగొండ సుప్రియ, చిల్లే కుమారి తదితర బాలింతలకు చంటి బిడ్డలకు కిట్స్, పండ్లు, ఔషధాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాదు, గౌరవ డైరెక్టర్ శ్రీ కొల్లేపర వెంకన్న బాబు, ఛైర్మన్ నంబూరి అంజిబాబు, కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, విలేజ్ కన్వీనర్ బాలనాగు రాంబాబు పాల్గొన్నారు.

## ఈ నెల 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

పోడూరు, నవంబర్-12, ప్రభాతవార్త: మండలంలోని జిన్నూరులో శ్రీ సీతారామరాజు విజ్ఞాన ప్రభా శాఖా గ్రంథాలయం నందు ఈనెల 14 నుండి 20 తేదీ వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపనున్నట్లు గ్రంథాలయ పాలకురాలు బత్తుల జోగారత్నం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఇందుకూరి కొండ సూర్యనారాయణ రాజు లు తెలిపారు. ఈనెల 14న ఉదయం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దండు కృష్ణంరాజు జాతీయ పతాకావిష్కరణ చేసి గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా వారం రోజుల పాటు సీనియర్, జూనియర్ విద్యార్థులకు, మహిళలకు వివిధ విజ్ఞాన వినోద పోటీలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సహాయ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 20న జరిగే బహుమతి ప్రధాన సభలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వారిచే బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. దాతల సహకారంతో పేద విద్యార్థులకు దుస్తులు, వృద్ధ కళాకారునికి పింఛన్ పంపిణీ చెయ్యటం జరుగుతుందని ఆయన తెలిపారు.

# బాలికల హక్కులపై సమావేశం



అత్తిలి - నవంబర్ 12 ( ప్రభాత వార్త ):బాలికల రక్షణకోసం ప్రభుత్వం పలు చట్టాలను ప్రభుత్వం చేసిందని అత్తిలి ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు పి. కుమారి అన్నారు . అత్తిలి మండలం అత్తిలి బాలికల ఉన్నత పాఠశాల , పాలి ఉన్నత పాథశాల లో 130 మంది విద్యార్థులకు బాలికల హక్కుల రక్షణ సదస్సులు నిర్వహించారు. బాలల న్యాయ చట్టం , పాక్సో చట్టం , బాల్య వివాహాల నిరోధ చట్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సి హెచ్ . విజయ సత్య , సీహెచ్ సత్యనారాయణ , కె . స్వర్ణలత , ఫై వాణి తదితరులు మాట్లాడారు.

## కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలి



ప్రభాతవార్త కొయ్యలగూడెం నవంబర్ 12: కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానలు నిలబెట్టుకోవాలని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జమ్మి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడె పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద మండల నాయకుల సమావేశం వెలగల. రామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి .శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఇళ్ళు , ఇళ్ల స్థలాలు లేని నిరుపేద ప్రజలకు పట్టణాలలో రెండు సెంట్లు భూమి, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్ల భూమి ఇవ్వాలని తెలిపారు. పేద ప్రజలు గృహాలు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు వరకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు. రేషన్ కార్డు లేక అనేకమంది పలు ఇబ్బందులకు గురవుతున్నారని, రేషన్ కార్డు లేని వారికి వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్లు ,ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని కోరుతూ సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, పట్టణ కార్యదర్శి ఎస్. కే. బాజీ, మహిళ నాయకురాలు ఎల్లిబోయిన. లక్ష్మి, షేక్ సైదాని, చెక్కిరెడ్డి. సోమరాజు, చల్లా బాబురావు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు ఆవశ్యకతను తెలియజేస్తున్న మేఘలాదేవి



ప్రభాతవార్త కొయ్యలగూడెం నవంబర్ 12 : తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, తప్పనిసరిగా టిడిపి సభ్యత్వ%శీ% నమోదు చేసుకోవాలని, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘాలా దేవి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం పట్టణంలో గత మూడు రోజుల నుండి పార్టీ కార్యకర్తల ఇంటింటికి తిరుగుతూ టిడిపి సభ్యత్వాలు నమోదు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతోనేనని , కూటమి పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దశలో ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడంతో ఎంతో లబ్ధి చేకూరుతుందని , ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తప్పనిసరిగా సభ్యత్వం పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్త రమ, కళింగ రవి, కర్రీ గణేష్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పొగాకు పంట నియంత్రణ పై అవగాహన సదస్సు



ప్రభాతవార్త కొయ్యలగూడెం నవంబర్ 12: పొగాకు పంటను నిర్ణీత కోట మేరకే పండించాలి అని పొగాకు బోర్డ్ రీజినల్ మేనేజర్ జి .ఎల్. కె. ప్రసాద్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం పొగాకు బోర్డ్ ఆవరణలో రైతులకు పొగాకు పంట నియంత్రణ పై వేలం కేంద్ర నిర్వహణ అధికారిని ఎం. గ్రేస్ మార్గరేట్ ఆధ్వర్యంలో పంట నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జి.ఎల్.కె ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పరిమితికి మించి పొగాకు పండిస్తే నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. చౌడు భూముల్లో, పల్లపు భూముల్లో, పొగాకు పండించవద్దని సూచించారు. కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ పురుగు మందులు , అవశేషాలు లేని పొగాకు కు ఎక్కువ డిమాండ్ ఉంటుందని అన్నారు. రైతులు ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్ మల్చింగ్ వినియోగించడం ప్రారంభించారని, దాని వలన లాభం కంటే నష్టాలే ఎక్కువ అని, నికోటి శాతం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి ఎల్ ఎం. కొట్రేషి, పి ఎస్ ఎస్ కంపెనీ మేనేజర్ జె .రఘురాం, జి పి ఐ కంపెనీ బి. రవి, పొగాకు రైతు సంఘం అధ్యక్షులు కాకర్ల. వివేకనంద, రైతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 కు నూజివీడు ట్రిపుల్ఐటీ ఎంపిక

**నూజివీడు, నవంబర్12 ప్రభాతవార్త:** స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 గ్రాండ్ ఫినాలేలో పోటీ పడేందుకు నూజివీడు ట్రిబుల్ ఐటీ విద్యార్థులు ఎంపికైనారు. క్యాంపస్ నుండి 2 విద్యార్థి బృందాలు ఏ.ఐ.సి.టి.ఈ సహకారంతో విద్యా మంత్రిత్వ శాఖ "ఇన్నోవేషన్ సెల్"ను నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ కొరకు భారతదేశం అంతటా విద్యార్థుల నుండి 500 కంటే ఎక్కువ సబ్మిషన్లను ఆకర్షించింది. విద్యార్థులకు వారి సాంకేతిక సృజనాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడం ద్వారా వినూత్న పరిష్కారాల ద్వారా వాస్తవ-ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఒక వేదికను అందిస్తుంది. మెషిన్ లెర్నింగ్ని ఉపయోగించి "స్మార్ట్ ఆటోమేషన్ ఆఫ్ డైనమిక్ రూట్ రేషనలైజేషన్"పై దృష్టి సారించి, సమస్య ప్రకటన ఎస్ .ఐ. హెచ్ -1617 కోసం సాఫ్ట్వేర్ ట్రాక్ కింద పి. వెంకటేష్ నేతృత్వంలోని "ఛేజింగ్ హారిజన్స్" బృందం పోటీపడుతుంది. అధునాతన ఆటోమేషన్ టెక్నిక్ల ద్వారా రూట్ ఆప్టిమైజేషన్ను విప్లవాత్మకంగా మార్చడం వారి ప్రాజెక్ట్ లక్ష్యం. సభ్యులు మనోజ్ కుమార్, వినుత స్నేహ, విశ్వ దత్తా, నౌషిన్ ఫర్హానా మరియు సిద్ధార్థతో కూడిన బృందం డిసెంబర్ 11 ,12 తేదీలలో ఛత్తీస్గఢ్లోని భిలాయ్లోని రుంగ్టా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో తమ పరిష్కారాన్ని ప్రదర్శించనున్నారు. పోటీపడుతుంది. ట్రిబుల్ ఐటీ డైరెక్టర్ ఎస్. అమరేంద్ర కుమార్, ఏవో డా. బి. లక్ష్మణ్, ఫైనాన్స్ ఆఫీసర్ డా. నాగార్జున దేవి , ప్లేస్మెంట్స్ ఇంచార్జ్ పి. శ్యామ్ ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించి జాతీయస్థాయిలో



వీరు గొప్ప విజయాన్ని సాధించాలని కోరారు.

# హార్టికల్చర్ హబ్ గా ఏలూరు జిల్లా

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ప్రభాతవార్త ఏలూరు:** ఉద్యానవన పంటల విస్తీర్ణాన్ని మరింత పెంచి ఏలూరు జిల్లాను 'హార్టికల్చర్ హబ్' గా తీర్చిదిద్దేలా రైతుల్లో అధికారులు చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. ఉద్యానవన పంటలలో విన్నూత్న పంటల పెంపకం, ఉత్పాదకత, అంతర పంటల సాగు, తదితర అంశాలపై పరిశీలనకు పెదవేగి మండలంలో దిబ్బగూడెం, గార్లమడుగు, లక్ష్మీపురం పెదవేగి, తదితర గ్రామాలలో ఉద్యానవన పంటల సాగును కలెక్టర్ అధికారులతో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో లక్షా 40 వేల హెక్టార్ల మేర ఉద్యానవన పంటలు సాగవుతున్నాయన్నారు. ఏలూరు జిల్లాలో ఆయిల్ పామ్, కోకో, మామిడి, వంటి పంటల సాగుకు ఎంతో అనుకూలమైన వాతావరణం ఉందని, దీనిని సద్వినియోగం చేసుకుని ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణం పెంచేందుకు, విస్తరణ, ఉత్తమ యాజమాన్య పద్ధతులు, వాతావరణ అనుకూల పరిస్థితులు, ఉత్పాదకత, ప్రకృతి వ్యవసాయం, ఏ ప్రాంతాలలో ఏ పంటలకు అనుకూలం అన్న విషయాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉద్యానవన పంటల సాగులో అంతర పంటల సాగు, మల్టీ క్రాప్ విధానం, డ్రిప్ ఇరిగేషన్ పై కూడా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఉద్యానవన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం, పథకాలు, సబ్సిడీలపై కూడా రైతులకు అవగాహన కలిగించి ఉద్యానవన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా అధికారులు కృషి చేయాలన్నారు. ముందుగా దిబ్బగూడెంలో పులిపాటి చక్రపాటి సాగు క్షేత్రంలో ఆయిల్ పామ్, కొబ్బరి తోటలు, వాటిలో అంతర పంటలుగా ప్రకృతి వ్యవసాయంతో కోకో, పసుపు, మిరియాలు, అవకాడో, తదితర పంటల సాగును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గార్లమడుగు గ్రామంలో తాతిన నరసింహారావు అరటి తోటలలో డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం పెదవేగిలోని ఆయిల్ ఫెడ్ వారి ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెదవేగిలో ఆలపాటి సత్యనారాయణ ఆయిల్ పామ్, కోకో అంతర సాగును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెదవేగి మండలం లక్ష్మీపురంలో కూచిపూడి హరికృష్ణ కొబ్బరి తోటలో అంతర పంటలుగా



దాల్చినచెక్క, యాలకులు, వక్క, జాజికాయ, లిచీ, తదితర పంటల సాగు గురించి ఆయా రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పీడీ రవి కుమార్, రైతులు, ప్రభృతులు పాల్గొన్నారు.



# మానవతా, నైతిక విలువలు పెంపొందించు కోవాలి

**నూజివీడు, నవంబరు12 ప్రభాతవార్త:** విద్యార్థులు బాల్య దశ నుండి నైతిక, మానవతా విలువలు పెంపొందించుకోవాలని ప్రముఖ కవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఈ. శేషయ్య అన్నారు. మంగళవారం ముసునూరు ఏ.పీ .ఆర్. ఎస్ .బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సాంకేతిక అభివృద్ధి యుగములో విద్యార్థులు సోషల్ మీడియా, ఇతర సామాజిక మాధ్యమాలలో సమయాన్ని వృధా చేసుకోకుండా వారికి అవసరమైన వాటిని చూసుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. నేడు సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులు పక్కదోవ పట్టడానికి పలు విధాలుగా ప్రేరేపణాలు కలుగుతున్నాయి అన్నారు. విద్యార్థులు తమ లక్ష్యం ఎంపిక చేసుకుని ఆ దిశగా చేయాలన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత బి. ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే , అల్లూరి సీతారామరాజు వంటి మహనీయులు నిస్వార్ధంగా దేశ ప్రజల కోసం వారి జీవితాలను త్యాగం చేశారన్నారు. ఆ మహనీయుల త్యాగం వృధా కాకుండా ప్రతి విద్యార్థి ఒక సైంటిస్ట్ గా, ఒక మంచి అధికారిగా , సామాజికవేత్తగా, వారు ఎంచుకున్న రంగాలలో ప్రావీణ్యత సాధించాలన్నారు. నూజివీడు మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ముసునూరు గురుకుల పాఠశాల విద్యార్థినులను ఉద్దేశించి కెరియర్ గైడెన్స్, నైతిక విలువల గురించి అవగాహన కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కొండా బత్తుల ప్రవీణ, పి .ఈ. టి నాగ మల్లేశ్వరి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామారావు, సిఐటియు నాయకులు



హనుమాన్లు, ,రిటైర్డ్ ఎస్ఐ తిరుపతి రావు, అనంతలక్ష్మి , ఏటీపీ యామిని గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థి నెలకు మోమెంటోలు, బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

# దేవాలయాల రక్షణ కోసం జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం.

## .హైందవ శంఖారావం జిల్లా ప్రముఖ్ వంశీ

**ఏలూరు ప్రభాతవార్త :** రాష్ట్రంలో హిందూ దేవాలయాల రక్షణ కోసం జనవరి ఐదో తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న హైందవ శంఖారావం బహిరంగ సభ కు ప్రతి హిందువు తరలివచ్చి విజయవంతం చేయాలని హైందవ శంఖారావం జిల్లా ప్రముఖ్ వంశీ పిలుపునిచ్చారు. భీమడోలు లోని డాక్టర్ బెనర్జీ గారి కళ్యాణ మండపంలో మంగళవారం మధ్యాహ్నం ఉంగుటూరు ఖండ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు హిందూ సంఘాల ప్రతినిధులు, విశ్వహిందూ పరిషత్ పరివార్ క్షేత్రాలు చెందిన వారు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. హైందవ శంఖారావం కు ప్రతి గ్రామం నుంచి హిందువులు కదలి రావాలి వచ్చి శంఖారావాన్ని విజయవంతం చేసేందుకే జిల్లా వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని వంశీ తెలిపారు. హిందూ దేవాలయాలలో హిందూ ఉద్యోగులు మాత్రమే పని చేయాలని,ఇతర మతాలకు చెందిన ఉద్యోగులను వెనక్కి పంపించాలి అనే పలు డిమాండ్ లతో నిర్వహిస్తున్న హైందవ శంఖారావసభ కోసం అన్ని గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీల ద్వారా పెద్ద సంఖ్యలో హైందవ శంఖారావం కు కదలి రావాలి అని సక్షమ్ ప్రాంత కార్యవర్గ సభ్యులు జగన్నాథం సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రచారక్ విశ్వనాథ్, ఉంగుటూరు ఖండ కార్యవాహ జయరాజు, బిజెపి ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# హెల్మెట్ శిరోభారం కాదు - ప్రాణాలకు రక్షణ కవచం - వాహణదారుల అవగాహణా సదస్సులో ఉండి ఎస్ఐ

**ఉండి. నవంబర్12. ప్రభాతవార్త:** ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని హెల్మెట్ రక్షణ కవచం లా పనిచేస్తుందని స్థానిక ఎస్సై నసీరుల్లా అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా 165 జాతీయ రహదారి ప్రక్కన కోట్ల ఫంక్షన్ హాల్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ధారణ పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. హెల్మెట్ ధరించడం వల్ల కలుగు ప్రయోజనాలను యువకులకు వివరించారు. ఈ సందర్భంగా నసీరుల్లా మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి అని తాము శతవిధాల నెత్తి నోరు కొట్టుకుని వాహనదారులకు చెప్తున్నా వారు పెడచెవిని పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలు పెడుతున్న హెల్మెట్ ధరించే విషయంలో వాహనదారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించటం తగదని హితవు పలికారు. సోమవారం 165 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కో లమూరు కు చెందిన సుబ్బరాజు మరణం వాహనదారులకు గుర్తు చేశారు. ప్రయాణం చేసేటప్పుడు అశ్రద్ధ, అతివేగం పనికిరాదని పేర్కొన్నారు. ప్రాణం విలువ తెలుసుకొని మనకి ఒక కుటుంబం ఉన్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీ భద్రత ప్రాణ రక్షణ కోసమే తాము పరితపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు వాహనదారులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభం

**పోడూరు, నవంబర్-12, ప్రభాతవార్త:** మండలంలోని పండితవిల్లూరులో ధాన్యం కొనుగోలు కేంద్రమును ప్రారంభించినట్లు స్థానిక తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు అనగా కామన్ వెరైటీ ధాన్యాలు క్వింటాలు కు రూ.2300/- లకు 75 కేజీలు బస్తా కు రూ.1725/- కు మరియు గ్రేడ్ ఏ రకం క్వింటాలకు 2320/- మరియు 75 కేజీ బస్తాకు రూ.1740/- కు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించియున్నందున, మరియు రైతు ధాన్యం అమ్మకం చేసిన 48 గంటల లోపుగా



ధాన్యం కొనుగోలు సొమ్మును రైతు యొక్క బ్యాంకు అక్కౌంట్ లో నేరుగా జమ చేయబడునని తెలిపారు. తేమ శాతము కొరకు ధాన్యం యొక్క శాంపిల్స్ ను "రైతు సేవా కేంద్రాలు లో నిర్ధారించుకొని, వ్యవసాయ సహాయకులు వద్ద నుండి ఖాళీ గోనె సంచులను పొంది, ధాన్యమును తమకు నచ్చిన మిల్లుకు తొలుకొనుటకు గాను ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమములో సివిల్ సప్లైస్ డి.టి.కె. పి. నాగదేవి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, కందుల రాంబాబు, గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొనియున్నారు.

# ఘనంగా కార్తీక దామోదర పూజ

**పెనుమంట్ర, నవంబర్-12, ప్రభాతవార్త:** మండలంలోని మార్టేరు ఎస్ వి జి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం వద్ద ఉన్న ఉసిరి మొక్క వద్ద దశమి ఏకాదశి లతో కూడుకున్న కార్తీక సోమవారం రోజున వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణలతో శ్రీ తమనంపూడి ఈశ్వర్ రెడ్డి దంపతులచే కార్తీక దామోదర లక్ష్మీనారాయణలకు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ కర్రి కృష్ణారెడ్డి దంపతులు, మానవతా మూర్తి దంపతులు, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ జి రామా రెడ్డి, కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సత్తి సుబ్బన్న



రెడ్డి, అల్లం భాస్కర్ రెడ్డి స్వామి, జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు సిహెచ్ నరేంద్ర మరియు ఉపాధ్యాయులు ద్వారంపూడి తిరుమల సోమా రెడ్డి, మదర్ హెల్పింగ్ అసోసియేషన్ సభ్యులు రాధాకృష్ణ శ్రీనివాస్ రెడ్డి, యూత్ బాస్కెట్బాల్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్స్ గా వ్యవహరించిన గుడిమెట్ల లక్ష్మణ రెడ్డికి, కనిటి మురళీకృష్ణకి కృతజ్ఞతలు తెలియచేసినట్లు సత్తి సుబ్బన్నరెడ్డి ఒక ప్రకటనలో తెలియ చేసినారు.

# పశ్చిమగోదావరి, ఏలూరు వార్త

## వ్యాపార, వ్యవసాయ, రంగ మహిళలకు అండగా గ్రామీణ ఫౌండేషన్ :కలెక్టర్

**భీమవరం నవంబర్ 12 ప్రభాతవార్త :** మహిళా వ్యవసాయ, వ్యాపారవేత్తలకు అండగా నిలిచేందుకు గ్రామీణ్ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామీణ్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై జిల్లాలో వివిధ చిన్న తరహా పరిశ్రమల వ్యవస్థాపకులను ప్రోత్సహించే దిశగా అందించే సాయంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన యానాది, ఎరుకల కుటుంబాల్లోని మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించాలన్నారు. జిల్లాలో సుమారు 3.10 కోట్ల ఎస్.హెచ్.జి మహిళలు సుమారు రూ.3 వేల కోట్ల రూపాయల రుణాలను పొందుతున్నారని, వాటిని అభివృద్ధి ఆధారిత కార్యక్రమాల్లో పెట్టుబడులు పెట్టి భాగస్వాములుగా ఉంచేందుకు సహకరించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొంతమంది మహిళలు కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమల్లో



భాగస్వామ్యులుగా ఉన్నారని, ప్రధానంగా జిల్లాలో లేసు అల్లికలు, పిండి వంటలు, పచ్చళ్ళు తయారీ, నరసాపురం, భీమవరం, మొగల్తూరు, యలమంచిలి మండలాలకు చెందిన కొంతమంది మత్స్యకార మహిళలు ఐస్ బాక్సుల ద్వారా పచ్చి చేపల వ్యాపారం తదితరాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే మహిళ రైతులను ప్రోత్సహించే దిశగా డ్రోన్ టెక్నాలజీని అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. జిల్లా మరింత మంది మహిళలను వివిధ రంగాలలో వ్యవస్థాపకులుగా నిలబెట్టేందుకు గ్రామీణ్ ఫౌండేషన్ సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.

# పారిశుధ్య పనులు పరిశీలించిన కమిషనర్

**ప్రభాతవార్త నరసాపురం :** పట్టణంలో మంగళవారం ఉదయం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పిం చారు నరసాపురం మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య కాలువల్లో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు తొలగించాలని, ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా డస్టబిన్లలోనే వేయాలని ప్రజలకు సూచించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్.సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. సచివాలయ సిబంది పాల్గొన్నారు





# గ్రంథాలయ వారోత్సవాల్లో పోటీలు

**ప్రభాతవార్త నరసాపురం :** రాష్ట్ర పౌర గ్రంథాలయ సంచాలకులు,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారు ఉత్తర్వులు ప్రకారము నరసాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కేజేఎస్ఎల్ కుమారి తెలిపారు ఈ సందర్భంగా 14వ తేదీ వారోత్సవాలు ప్రారంభం బాలల దినోత్సవం చిత్రలేఖనం పోటీ 15వ తేదీ పుస్తక ప్రదర్శన డ్రగ్స్ పై అవగాహన సదస్సు,పత్రిక పఠనం పోటీలు 16వ తేదీ గ్రంథాలయ ప్రముఖులు కు నివాళి వ్యాసరచన పోటీలు 17వ తేదీ కవి సమ్మేళనం కవితల పోటీ పాటల పోటీలు 18 వ తేదీ చదరంగం పోటీలు మ్యూజికల్ చైర్స్ పోటీ 19వ తేదీ మహిళా దినోత్సవం క్విజ్ పోటీలు 20వ తేదీ ముగింపు సభ బహుమతి ప్రధానం జరుగును కావున విద్యార్థిని విద్యార్థులు స్థానిక విద్యాసంస్థలు ఉపాధ్యాయులు పుస్తక ప్రియులు పట్టణ ప్రజలు ఈకార్యక్రమములో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కే జేఎస్ ఎల్ కుమారి కోరారు.



# బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

## - బిజెపి నేత వేంపాటి విష్ణు

**కైకలూరు నవంబర్ 12(ప్రభాతవార్త) :** బూత్ స్థాయి నుండి భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలని కైకలూరు నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వేంపాటి విష్ణు తెలిపారు. మంగళవారం ఉదయం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద మండల అధ్యక్షులు కట్టా వీర రాఘవులు అధ్యక్షతన పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వేంపాటి విష్ణు రావు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి సంస్థాగత నిర్మాణం కీలక ఘట్టమని, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలోనే అత్యధికంగా 50 వేలు పైగా సభ్యత్వాలు నమోదు చేసి , నాలుగు మండలాలకు మొదటి దశలోనే మండల కమిటీ కి అర్హత సాధించామన్నారు. ప్రతి బూత్ కమిటీలోను పార్టీ సిద్ధాంతాలు మరియు భావజాలం పట్ల విధేయత కల్గి అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలకు బాధ్యతలు అప్పగించి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పని చేసి పార్టీ బలోపేతానికి



కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేంపాటి గోవింద చంద్రశేఖర్, బొల్లా శ్యామల రాజు,పామర్తి రాంబాబు, మోదుగమూడి లక్ష్మయ్య, బోడావుల రాజేష్, జగదీష్, కె.నగేష్, సూర్య నారాయణ,ప్రభుదాస్ ,బోయిన బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - సిపిఐ ఏరియా కార్యదర్శి కలి శెట్టి వెంకట్రావు డిమాండ్.

**ఉండి. నవంబర్12. ప్రభాతవార్త:** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఉండి సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సభ్యులు సనపల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రమైన ఉండి జంగాల కాలనీలో సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గూడు, నీడ లేని అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు నింపే కార్యక్రమానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇంటింటికి తిరిగి దరఖాస్తు నింపారు. ఈ సందర్భంగా వెంకట్రావు సనపల శ్రీనువాస్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన పేదల తలరాత మారలేదని విమర్శించారు. ఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏరు దాటకముందు ఏరు మల్లయ్య ఏరు దాటాక బోడి మల్లయ్య అనే చందంగా వ్యవహరించడం పరిపాటిగా మారిందని విమర్శించారు. అర్హులైన పేదలకు గూడు నీడ కల్పించడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఎద్దేవా చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టి ఐదు నెలలు కావస్తున్న ఇళ్ల స్థలాలు ఊసే తీసుకురాకపోవటం దారుణం అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో కూడా పేదలకు, వ్యవసాయ కార్మికులకు సముచిత స్థానం కల్పించలేదని విమర్శించారు. అర్హులైన పేదలకు గూడు, నీడ కల్పించాలని లేనిపక్షంలో ఈ ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పేదలకు గూడు ,నీడ కల్పించాలని కోరుతూ ఈనెల 18వ తేదీన వార్డు, గ్రామ, మండల, కేంద్రాలలో సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ మహా ధర్నా లో పేదలు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉండి ఏరియా సమితి కార్యదర్శి తమ్మినాన శ్రీనివాసు ,శాఖ కార్యదర్శి వీరన్న పల్లి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం స్టీమర్ రోడ్ లో నూతనంగా షాపును ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్ మాజీ ఎమ్మెల్యే జానకిరామ్ కొత్తూరు రామరాజు చాగంటి చిన్న కోటిపల్లి సురేష్ తదితరులు.
నరసాపురం ప్రభాతవార్త

# నల్లబియ్యం పోషకమయం !




ఒడిశాలో పండించే కళావతి నల్లబియ్యంలో సాధారణ బ్లాక్‌టెస్‌లో కన్నా ఎక్కువ దోషాలున్నట్లు పేర్కొన్న పాయలశర్మ. ఈమె సంబల్పూర్ విశ్వవిద్యాలయం, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ అండ్ న్యూట్రిషన్ డిగ్రీ పీహెచ్, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు ఈ బియ్యంతో న్యూట్రీ పౌడర్ తయారు చేసి పేటెంటూ పొందారు. అదెలాగంటే...ఒడిశా రైతులు ఏళ్లక్రితం 'కళావతి నల్లబియ్యం' రకాన్ని సాగు చేసేవారు. క్రమేపీ ఈ రకం బియ్యాన్ని పండించడం తగ్గించారు. కాలక్రమేణా మరుగున వాటిపై పరిశోధనలు చేయాలనుకుంటున్నారా, వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజలవణాలు వంటి పోషకాల విలువలను పుష్కలంగా గుర్తించారు. ఇటీవల మా రాష్ట్రంలో జరిపిన ఓ సర్వే... పోషకాహార లోపానికి గురైన చిన్నారుల శాతం ఎక్కువగా ఉందని వెల్లడించడం నన్ను ఆలోచనల్లో పడేసింది. ఈ సమస్యను నల్లబియ్యంతో తగ్గించొచ్చని భావించి పిల్లల కోసం ప్రత్యేకంగా ఏదైనా ఉత్పత్తిని తీసుకురావాలనుకున్నా. ఎన్నో ప్రయోగాలు చేశా. చివరికి బియ్యాన్ని ఉడికించి అరబెట్టి పొడిగా. దీనికి వేరుశనగ, రాగులు, సోయాబీన్స్, బెల్లం, పాలపొడి



కలిపి 'న్యూట్రీనెస్ట్'ను తయారుచేశా. పిల్లలకు తేలికగా జీర్ణమయ్యేలా చేసిన ఈ ఫుడ్ ఫార్ములాని కనిపెట్టేందుకు నాకు ఏడాది పట్టింది. ఈ ఉత్పత్తిని మొదట ఎలుకపై ప్రయోగించాం. వీటిని మూడు గ్రూపులుగా విభజించి ఒక్కోదానిలో ఏడు ఉండేలా చూసుకున్నాం. మొదటిదానిలో ఉన్నవాటికి సంప్రదాయ బేబీ ఫుడ్, రెండో బృందంలో ఉన్న ఎలుకలకు మార్కెట్లో దొరికే బేబీ ఫుడ్ అందించాం. ఇక మూడోగ్రూపుకి ఖన్యూట్రీనెస్ట్ఖ పొడిని అందించాం. రెండువారాల తరవాత పరీక్షిస్తే... మేం చేసిన న్యూట్రీనెస్ట్ పొడిని తిన్న ఎలుకలు మిగిలినవాటి కన్నా ఆరోగ్యంగా కనిపించాయి. తరవాతే మేం ఈ పౌడర్‌ని గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు అందించడం ఆరంభించాం. కొన్నాళ్లకు ఆ చిన్నారుల్లోనూ పోషకాహారలోపం తగ్గినట్లు గుర్తించాం. మేం తయారుచేసిన ఈ పొడికి పేటెంట్నూ అందుకుంటాంఖ అని పాయల్ శర్మ చెప్పారు. ఇక ప్రభుత్వ సాయంతో ఆరోగ్యకేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడీలకు అందజేయడమే తమ ముందు ఉన్న లక్ష్యమని అంటారామె. □

# దేశంలోనే తొలి జంతు వ్యాక్సిన్ సంస్థ ..




**ఆహారంలోని రసాయనాలు ఆరోగ్యాన్నే కాదు. దేశ ఆర్థిక వ్యవస్థనీ దెబ్బతీస్తున్నాయి. అందుకే వాటికో పరిష్కారం చూపాలనుకున్నారు డా. జలచరి. భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు కృష్ణ ఎల్ల, సుచిత్రల తనయ ఆమె. డెర్మటాలజిస్ట్... దేశంలోనే తొలి జంతు వ్యాక్సిన్ సంస్థ 'బయోవెట్' నిర్వాహకురాలు, అనామయ్ బయోటెక్ డైరెక్టర్... ఇంకా ఎన్నో హోదాల్లో తనని తాను నిరూపించుకున్నారు. నాన్న కలగన్నట్లు 'ఎల్ల ఫుడ్స్' అంతర్జాతీయ స్థాయికి చేర్చారు.**

అమ్మానాన్నలు అమెరికా నుంచి భారత్‌లో టీకా సంస్థను స్థాపించాలనుకున్నారు. అప్పటికి నాకు పదకొండేళ్లు, తమ్ముడు రేచసికి ఆరేళ్లు. ఆ పరిశోధనలు, ప్రయోగాల గురించి అమ్మానాన్నలు మాట్లాడుతుంటే మాకూ ఆసక్తిగా అనిపించేవి. అందుకే, చిన్నప్పుడే సైన్స్ రంగంలోనే నా భవిష్యత్తును నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నా ముందు వెటర్నరీని ఎంచుకోవాలి... తరవాత మనసు డెర్మటాలజీ వైపు మళ్లి దానిలో ఎండీ చేశా, సొంత క్లినిక్ ప్రారంభించాలనుకున్నప్పుడు నాన్న భారత్ బయోటెక్ బయోథెరప్యూటిక్ విభాగ బాధ్యతలు తీసుకోమన్నారు. అదీ డెర్మటాలజీకి సంబంధించిందే. అదే తరవాత అనామయ్ బయోటెక్‌గా రూపాంతరం చెందింది. దీని ద్వారా చర్మానికి సంబంధించి పిల్లలు, పెద్దవాళ్లకు ఎన్నో ఉత్పత్తులను తీసుకొచ్చాం. మా ఉత్పత్తులు 11 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. బయోవెట్... జంతువుల వ్యాక్సిన్ సంస్థ. దేశంలోనే ఇది మొదటిది. ప్రపంచంలో రెండోది. బెంగళూరులో ప్రారంభించిన దీని బాధ్యతలూ నేనే చూస్తున్నా. కొవిడ్ సమయంలో 'కొవాగ్జిన్' తయారీలో ఈ సంస్థదీ కీలకపాత్రే. నిజానికి వ్యాక్సిన్ పంపిణీ బాధ్యతలూ నేనే తీసుకున్నా. కీలక సమయంలో పరిమితంగా ఉన్నవాటి పంపిణీ బాధ్యత కష్టమే. మేనేజ్మెంట్ డిగ్రీలు లేకపోయినా చుట్టూ పరిస్థితులను పరిశీలిస్తూ మెంటార్లు, సీనియర్ల దగ్గర నేర్చుకుంటూ ఆ బాధ్యతని నిర్వహించా. విమర్శకుల ప్రశంసల్నీ అందుకున్నా.

అయితే ఇందుకు ఓపిక, అంగీకరించే మనస్తత్వం అవసరం. అవన్నీ నేర్చుకున్నా కాబట్టే, వ్యాపార నిర్వహణపైగా అవగాహన కలిగింది. ఆ ఆలోచనతోనే... ఆరోగ్యం నుంచి ఆహారాన్ని వేరు చేయలేం. అందుకే 'ఎల్లా ఫుడ్స్' ప్రారంభించాం. నిజానికి ఇది నాన్న కల. 2019లోనే తీసుకొచ్చినా... కొవాగ్జిన్ తయారీలో తీరికలేక పక్కన పెట్టాం. ఇప్పుడు తిరిగి దానిపై దృష్టిపెట్టాం. నాన్నది వ్యవసాయ కుటుంబం కావడంతో రైతుల సమస్యలు తెలుసు. ఆరుగాలం కష్టపడినా శ్రమకు తగ్గ రాబడి రావడంలేదని గుర్తించారాయన. అంతెందుకు, సుగంధద్రవ్యాల ఎగుమతుల్లో భారతే అగ్రస్థానం. కానీ రసాయనాలు. సూక్ష్మజీవుల అవశేషాలు ఉన్నాయని చాలాసార్లు తిరస్కరణకు గురవుతుంటాయి. సాగు, స్టోరేజ్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్... ఇలా ప్రతిచోటా అవి కలుషితమవుతున్నాయి మరి. ఇది అనారోగ్యాలకు దారితీయడమే కాదు, దేశ ఆర్థికవ్యవస్థనీ దెబ్బతీస్తాయి. అందుకే కలుషిత రహిత, సహజ పద్ధతుల్లో పులియబెట్టిన పోషకాహారాన్ని అందిస్తూ దేశీ ఉత్పత్తులకు డిమాండ్ పెంచాలనుకున్నాం. ఫలితమే ఎల్లా ఫుడ్స్. ఈ సంస్థ బాధ్యతా నేనే తీసుకున్నా. ఆరోగ్యాన్నిచ్చే విటమిన్ డి, ప్రోబయాటిక్ ఆహారాలను క్రయోజనిక్, గామా స్టెరిలైజేషన్ విధానాల్లో తయారు చేస్తున్నాం. మసాలాలు, చిరుధాన్యాలతో చేసిన రెడీ టూ ఈట్ ఉత్పత్తులు, బెవరేజెస్, సోడియం స్నాక్స్ వంటివాటితోపాటు బంగినపల్లి, నీలం, చిన్నరసాలు, పెద్దరసాలు.. లాంటి మామిడి రకాలనీ ఎగుమతి చేస్తున్నాం. పలు కార్పొరేట్ సంస్థలు, క్యాంటీన్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, స్టార్ హోటళ్లు, ఎయిర్ ఇండియా... వంటి సంస్థలకూ అందిస్తున్నాం. కర్ణాటకలోని మలూరులో మా ప్రొడక్షన్ సెంటర్ ఉంది. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రైతుల నుంచే పంట సేకరిస్తున్నాం ఇందుకోసం వాళ్లకి సాగుపరంగా అవసరమైన శిక్షణనీ ఇస్తున్నాం. ఆ ప్రమాణాలను పాటిస్తుండటంతో వారికి గిట్టుబాటు పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఎల్లా ఫుడ్స్‌కి 160కిపైగా రిటైల్ అవుట్లెట్స్ ఉన్నాయి. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరిదీ జీవనశైలే! అంతెందుకు, నేనూ ఎన్నో బాధ్యతలు నిర్వర్తిస్తున్నా. కానీ... వృత్తినీ, జీవితాన్నీ సమన్వయం చేసుకోవాలంటే మల్టీటాస్కింగ్ తప్పనిసరి. ఈ సందర్భంలో ఇష్టమైనవి త్యాగం చేయాలి. తీరిక సమయాల్లో వాటిని ఆస్వాదించాలి. నేను అదే కాబట్టే, ఏదో కోల్పోతున్నానన్న భావన ఉండదు. □

# మసాలా స్వచ్ఛమేనా?

భారతీయ వంటకాల గుణాలున్నవే... ఎన్నో నివేదికలు చెబుతున్న మాట విదేశీయులు మన ఆహార తయారీకి ముచ్చట పడుతుంటారు. వంటలు ఆకర్షించేలా కనిపించడానికీ, రుచి, సువాసనలూ పెంచడానికీ ఎన్నెన్ని మసాలాలు వాడుతుంటామో! సమపాళ్లలో వాడటం ఒక మ్యాజిక్కే! కానీ అవి ఆరోగ్యకరమేనా?



కల్తీ... ఈ మధ్య ఎక్కువగా వినబడుతున్న మాట. మిగతాకీ సరిలెమ్మని ఊరుకోవమో కానీ మనం జీవించడానికే, ఆరోగ్యంగా ఉండటానికీ అవసరమైన ఆహారమే కల్తీ అయితే? అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్టే ఒకప్పుడు ఇంట్లోకి అవసరమైనవన్నీ మహిళలే స్వయంగా సి చేసుకునేవారు. ఇంట్లో చేసుకునే ఓపిక లేకో... సరిగా కుదరడం లేదనో బయట కొనుక్కోవడం మామూలైంది. కళ్లకు ఆకర్షించేలా కనపడుతున్నా వాటిల్లో చెక్క పొట్టు, యాసిడ్స్, జంతునూనెలు. ఏమేం ఉంటున్నాయో ఊహించుకుంటేనే గుండెల్లో భయం పుడుతుంది. అందుకే పరీక్షించుకోవాలి. సరైనదని అనిపిస్తేనే వాడాలి.

**.పసుపు...** ఇమ్యూనిటీని పెంచుతుంది, కూరకి చక్కని రంగుని ఇస్తుందని కచ్చితంగా వాడతాం. కానీ రెండు రసాయనాలు కలి సేందుకు ఆస్కారమెక్కువ. గ్లాసులో కొన్ని నీళ్ల తీసుకుని, పావు స్పూను పసుపు కలపండి. నీళ్ల పసుపు రంగులోకి మారితే దానిలో హానికారక 'క్రోమైట్' ఉన్నట్టే పసుపు నీటి రంగును పెద్దగా మార్చదు మరి!

**దాల్చినచెక్క...** ఇదీ మందుల గానే. సాధారణంగా ఇది పలుచగా ఉంటుంది. అలా లేకుండా మందంగా మల్టిపుల్ లేయర్లతో ఉంటే నకిలీదని గుర్తించాలి.

**మసాలాలు...** దానియాలు, జీలకర్ర, సాంబారు పొడి అని ఎన్నెన్ని తెచ్చుకుంటాం! అవి కల్తీయా కాదా అని తెలుసుకోవాలంటే.. ఏదైనా పాత్రలో నీటిని తీసుకుని, దానిలో ఈ పొడులను వేయండి. నీటిపై తేలితే చెక్క పొట్టు కలిసినట్టే లేదా అయోడిన్ ద్రావణం ఒక చుక్క వేసి చూడండి. నీలం రంగులోకి మారితే పిండి కలిపారని అర్థం.

**లవంగం...** వీటి నుంచి తీసిన నూనెకు గిరాకీ ఎక్కువ. వీటిని నీటిలో వేయండి. మంచివైతే వీటిలోని నూనెల కారణంగా మునిగిపోతాయి. తేలుతున్నాయంటే మాత్రం నూనెలు తీసిన వాటిని అమ్మారన్నమాట కుంకుమపువ్వు స్వీట్లకు రంగులద్దడం కోసమనీ అందానికి మంచిదనీ ధర ఎక్కువైనా వాడుతుంటాం. ఇంత ఖర్చు పెట్టి అది నకిలీదైతే రేకను తీసుకుని వేళ్లే మధ్య నలపండి. అసలైన కుంకుమపువ్వు రేక గట్టిగా ఉంటుంది. □

# కల్తీ కుంకుమలో చర్మ సమస్యలు..



కుంకుమ సౌభాగ్యానికి చిహ్నం. ఈ వంటి పెళ్లైన మహిళలు కుంకుమ వాడడం సహజమే! కొందరు దీన్ని నుదుటన పెట్టుకుంటే.. మరికొందరు పాపిట్లో దిద్దుకుంటారు. అయితే ఈ రోజుల్లో కుంకుమ వాడే కొన్ని రకాల చర్మ సమస్యలు చూస్తున్నారు. వీటికి తయారీలో వాడే హానికారక రసాయనాలే కారణమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే కుంకుమను పరిశీలించడం తప్పనిసరి అంటున్నారు. అదెలాగో తెలుసుకుందాం..

ఈ రోజుల్లో మార్కెట్లో కల్తీ కాని వస్తువు లేదంటే అతిశయోక్తి కాదు. సహజసిద్ధంగా పండే పంటలు మొదలు తినే ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నారు కొందరు. అంతేకాదు.. ఈ కల్తీ వల్ల సౌందర్యోత్పత్తులూ తమ సహజత్వాన్ని కోల్పోతున్నాయి. వీటిలో కుంకుమ కూడా ఒకటి. ఎలాంటి సమస్యలొస్తాయ్? సహజంగా తయారుచేసిన కుంకుమ ముదురు ఎరుపు రంగులో ఉంటుంది.. లేదంటే కాస్త ఆరెంజ్ షేడ్‌లో దొరుకుతుంది. అయితే కొంతమంది వీటికి కృత్రిమ రంగులు, మెరిసేలా చేయడానికి లెడ్ మెర్క్యురీ వంటి రసాయనాలు కలుపుతున్నారు.



ఇలాంటి కల్తీ కుంకుమ వాడడం వల్ల చాలామందిలో చర్మానికి సంబంధించిన అలర్జీలు, ర్యాషెస్, దురద, ఆ ప్రదేశంలో చర్మం ఎరుపెక్కడం.. వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. మరికొందరిలో ఆ చర్మ భాగం నల్లగానూ మారుతుంటుంది. అయితే ఇలాంటి రసాయన పూరిత కుంకుమను ఉపయోగించడం వల్ల చర్మానికే కాదు.. ఆరోగ్యానికి హానికరమే అంటున్నారు నిపుణులు. ఇలాంటి కుంకుమను దీర్ఘకాలం పాటు వాడితే.. వీటి తయారీలో వాడిన హానికారక లోహాలు.. శ్వాస సంబంధిత సమస్యలకు దారితీయడంతో పాటు నాడీ, కణాలు, ప్రత్యుత్పత్తి వ్యవస్థలపైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది! ఫలితంగా ఆయా అవయవాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అటు ఆరోగ్యపరంగా, ఇటు సౌందర్య పరంగా ఆయా సమస్యలు రాకుండావారించుకోవాలంటే కొనే ముందే కుంకుమలోని కల్తీని కనిపెట్టడం మంచిదంటున్నారు నిపుణులు.

కొన్ని విషయాని చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు

◆ కుంకుమ సహజ రంగులో కాకుండా గులాబీ, కాషాయం, మరీ ముదురుగా.. ఇలా విభిన్నంగా చాలంటే రంగుల్లో దొరుకుతుంది. ఇలాంటి కుంకుమ కృత్రిమ రంగులు ఉపయోగించి తయారు చేసిందే అని గుర్తించాలని నిపుణులు అంటున్నారు, అందుకే ఉన్న కుంకుమ కొనకపోవడమే మంచిదంటున్నారు.

◆. సహజసిద్ధంగా తయారుచేసిన కుంకుమ గాఢమైన వాసనను కలిగి ఉండదు! ఒక రకమైన ఆహ్లాదకరమైన వాసనను కలిగి ఉంటుంది. అలా కాకుండా రసాయనాలు కలిపినట్లుగా గాఢమైన వాసన వచ్చినా, ఒక రకమైన లోహపు వాసన వచ్చినా.. దీన్ని కల్తీ కుంకుమగా దించవచ్చు.

◆ నీటి పరీక్ష ద్వారా కూడా కల్తీ కుంకుమను కనిపెట్టవచ్చు! ఈ విధంగా ఒక గ్లాసు నీటిలో కొద్దిగా కుంకుమ వేసి కలపాలి. అసలు కుంకుమ అయితే అది పూర్తిగా నీటిలో కలిసిపోతుంది. అదే నకిలీదైతే... నీళ్ల ఆయా రంగులోకి మారి పదార్థపు అవశేషాలు అడుక్కి చేరతాయంటున్నారు. నిపుణులు. □

ప్రేమలో ఉండటం అనేది ఒక అద్భుతమైన అనుభూతి. ఒకరికి ఒకరు దగ్గరకావడం అంటే ఎడతెగని ఉత్సాహం, ఒకరి కోసం ఒకరు ఆరాటపడటం ఉంటూనే అప్పుడప్పుడూ గొడవలు పడటం ఆపై సర్దుకుపోవడం లాంటివన్నీ వస్తూ పోతూ ఉంటాయి. ఇక ఈ మధ్యలో ముఖ్యమైన శృంగారం కూడా సంతోషంగా, సంతృప్తిగా సాగిపోవాలన్నా కూడా చాలా విషయాలకు రాజీ పడిపోతూ కాస్త అవగాహనతో సాగిపోవడం అవసరం. ఎప్పుడైనా పరిస్థితి చేయిదాటిపోతుందనే సమయానికి ఈ సలహాలను పాటించి చూడండి.

✦ ఒకరి మనసులను ఒకరు గౌరవించుకోండి. ఇద్దరూ రెండు భిన్నమైన మనస్సుల వారు అయితే ఆచరణాత్మకంగా ప్రతిదాని

## తరచుగా గొడవలు పడుతున్నారా?



గురించి భిన్నంగా ఆలోచిస్తారు. చిన్న చిన్న పొరపొచ్చాలు వచ్చినా సర్దుకునే గుణం కావాలి. ✦. కనెక్ట్ చేయడానికి డిస్‌కనెక్ట్ చేయండి. సోషల్ మీడియా, ఇంటర్నెట్ సాధారణంగా ఒకరిపై ఒకరు ఒత్తిడిని కలిగిస్తాయి. గదిలో మీరిద్దరూ మాత్రమే ఉంటే కలిసి భోజనం చేయండి. ఇద్దరి మధ్యలో జరిగిపోయిన పాత విషయాలను గురతుంచుకున్న మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకోండి. ✦. సంబంధాన్ని పూర్తిగా పాడు చేసే వాటిలోఒకరిపై ఒకరికి నమ్మకం లేకపోవడం ఒకటి. వ్యక్తిత్వంలో వచ్చే మార్పులు, ఆసక్తులు, లక్ష్యలలో ఆకస్మిక మార్పు మోసానికి సంకేతం అని చాలా మంది నమ్ముతారు. అసలు మీరు ఉన్నది సరైన మార్గంలోనేనా అనేది గమనించుకోవాలి. మీ ఇద్దరి మధ్యా వచ్చిన మార్పుకు ఎవరు బాధ్యులో కూడా గమనించాలి. వీలైతే మార్పును సవరించే విధంగా ఆలోచించాలి. వ్యక్తిత్వంలో మార్పురావడానికి మధ్య మీ పాత్ర ఏమైనా ఉందేమో చూసుకోవాలి. ✦ సంబంధంలో భావోద్వేగ దూరం: ఇద్దరికీ దూరం పెరుగుతుందని అనిపించాకా.. లింగభేదం లేకుండా ఈగోలకు పోకుండా సారీ చెప్పేసుకుని పరిస్థితిని చక్కదిద్దుకుంటే సమస్యలు పెద్దవి కావు. ఇద్దరూ పట్టుగా ఉంటే దూరం పెరిగే అవకాశం ఉంటుంది. ✦ బాధ్యతలు పంచుకోండి..పొరపాట్లు దొల్లాయని తెలిసాకా సారీ చెప్పకుండా సాగదీయకండి. ఇంటి బాధ్యతలను కలిసి పంచుకోండి. మనసులో మాటలు నచ్చిన పని చేసి తెలియపరచండి. ఇది ఇద్దరినీ మరింత దగ్గర చేస్తుంది. □

## జామపండుతో వ్యాధులు నివారణ

విటమిన్‌సి అనేక వ్యాధులను నివారిస్తుందన్న విషయం తెలిసిందే. ఆశ్చర్యకరమైన విషయం... చాలామంది అనుకునేదానికి భిన్నంగా నారింజ వంటి పండ్లతో తాజా జామపండులో ఉండే విటమిన్‌మోరాదులు ఇంకా ఎక్కువ. అందుకే జామ అనేక వ్యాధులను సమర్థంగా నివారిస్తుంది. టొమాటోలో ఉన్నట్లుగానే జామపండులోనూ లైకోపిన్ మోరాదులు చాలా ఎక్కువ అనేది యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ మాట ఈ 'లైకోపిన్' అనే పోషకం...



ప్రోస్టేట్ క్యాన్సర్ల పాటు చాలా రకాల క్యాన్సర్లను నివారి స్తుంది. ఉదాహరణకు ఉపోఫెరియల్ క్యాన్సర్, పెద్దపేడు కేన్సర్లను జామపండు సమర్థంగా నివారిస్తుంది. పచ్చికాయ కంటే కాస్తంత ముగ్గిన జామపండులో పీచు (ఫైబర్) మోతాదు చాలా ఎక్కువ. దాంతో అది మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొద్దున్న సాఫీగా మల విసర్జన జరగడం నుంచి కానిటరీ హ్యాబిట్ లో చాలా రకాల జబ్బులు నివారితమవుతున్నాయని తెలుస్తుంది. అంతేకాదు జామలో పొటాషియం కూడా ఎక్కువ కావడం వల్ల అది హైబీపీ నివారణకూ తోడ్పడుతుంది. దాదాపు 100 గ్రాముల జామపండులో 300 మి.గ్రా. మేరకు కండర నిర్మాణ సామర్థం ఉండటం వల్ల కండరాలు పెరుగుతూ ఎదిగే వయసు పిల్లలకు ఎంతో మేలు చేస్తుంది. ఇలా ఏ రకంగా చూసినా జామపండు అరోగ్యాన్ని నిధి, ఎన్నో వ్యాధుల నావారణకు పనిచేసే పెన్నిది. □

# లక్ష్యసాధన ముఖ్యం

ఒకసారి **దయానంద** సరస్వతి శిష్యులను ఉద్దేశించి.. ఖీమనలో కొందరు తాము చేసే పూజలతో భగవంతుడు సంతృప్తి చెందుతాడా, తమను ఆశీర్వదిస్తాడా అంటూ సందేహిస్తుంటారు. అలా మనసులో ద్వైదీభావం వల్ల సాధనలను నిర్లక్ష్యం చేస్తున్నారు. కానీ భక్తి, యుక్తి, శాస్త్ర విషయాలలో కొద్ది శక్తే ఉందని నిరాశ చెందాల్సిన పనిలేదు.



హృదయంగా కొనసాగిస్తే.. ఫలితం అపారంగా ఉంటుంది. కేవలం ఏడు రోజుల తపస్సుతో భక్త ధ్రువుడు చిరస్థాయిగా నిలిచే కీర్తిని సాధించాడు. భక్తులు దృఢ చిత్తంతో చిరు సాధన చేసిన విష్ణుమూర్తి కనిపెట్టుకుని ఉంటాడు. భక్తిగా ఒక్క అడుగు మనం వేస్తే ఆయన అంతే ఆర్తిగా రెండడుగులు మన వైపు వేస్తాడు. ఒక చిన్న ఉదాహరణ చూడండి.. లోకజ్ఞానం లేని ఓ వ్యక్తి పొరుగూరు వెళ్లేందుకు బయల్దేరాడు. లాంతరు పట్టుకుని నడుస్తూ ఏదో గుర్తొచ్చి.. అక్కడే ఆగిపోయి పెద్దగా ఏడవసాగాడు. అటుగా వచ్చిన సాధువు.. ఎందుకు ఏడుస్తున్నావని అడిగాడు. దానికతను నేను చేరాల్సిన ఊరు ఇంకా చాలా దూరం ఉంది. ఈ లాంతరులో నూనె అయిపోతే ఎలా? అందుకే ఏడుస్తున్నాను అన్నాడు. సాధువు నవ్వి తర్వాత దీపం ఉండదని ఇప్పుడు ఏడుస్తూ ఆగిపోతే కాలం వృథా అవుతుంది, దూరం అలాగే ఉంటుంది. రాబోయే సమస్య గురించి ఆలోచించడం మానేసి.. ఇప్పుడు వేగంగా నడిస్తే.. గమ్యమే చేరొచ్చు. లేదంటే మరో బాటసారి దారి చూపొచ్చు. గరుత్మంతుడి వంటి బలశాలి అయినా రెక్క విదల్చుకుంటే ఉన్నచోటే ఉండిపోతాడు. ఏ సౌకర్యాలూ లేని చీమలు మైళ్ల ప్రయాణిస్తాయని గుర్తుచేసుకో అంటూ హితవు పలికాడు. దాంతో ఆ కుర్రాడు తన తప్పు తెలుసుకుని ప్రయాణం సాగించాడు. లక్ష్యసాధనలో నిరుత్సాహం, అలస్యం పనికిరావని ఈ కథ చెబుతుందిఖ అని చెప్పారు. □

ఆధ్యాత్మికం

## దుస్తులపై మరకలు పోవాలంటే..

**చాలా ఇష్టంగా కొనుక్కున్న డ్రస్ ఎన్నో రోజులు వేసుకోకముందే దానిమీద** కాఫీనో, పచ్చడో ఒలికిందనుకోండి.. ఇంకేముంది ఆ మరకపోయి మునుపటిలా మెరుస్తూ అడ్రస్ కనిపించదని ఫిక్స్ అయిపోతాం. నిజానికి అదే జరిగేది. ఎన్ని వేసి రుద్దినా కూడా దుస్తుల మీద మరకలు పోవు. మరక పడకుండా ఉండాలే కానీ, పడిందా ఇక అంతే సంగతులు. ఇలా ఎన్నో ఇష్టమైన డ్రస్‌లను వాడకుండా మూలన పెడుతుంటాం. అయితే అసలు దుస్తుల మీద మరకలు పోవాలంటే ఏం చేయాలి అని ఆలోచిస్తే బోలెడు ఉపాయాలు పుట్టుకొస్తాయి.



వాటిలో కొన్ని ఇవిగో... పండ్ల రసాలు, కాఫీ, గ్రీజు, నూనె మరకలు ఓ పట్టాన వదిలిపోవు. వీటికోసం చాలా సమయాన్ని వెచ్చించాలి. పండ్ల రసాల మరకలు కనుక దుస్తులపై పడితే వాటిని నేరుగా వదిలించుకోలేం. సర్ఫ్‌కి కూడా లొంగదు. మరి వీటి మీద వెనిగర్ ఉపయోగించి చూడండి. చక్కని ఫలితం ఉంటుంది. డిటర్జెంట్ నీటిలో కాసేపు నాననిచ్చి, ఆపైన ఉతికితే మరకలు మాయం.గ్రీజ్, నూనె మరకలు.. దుస్తులపై లిప్ స్టిక్ మరక పడితే దానిపై కాస్త గ్లిజరిన్ రాసి అరగంట తర్వాత ఉతకాలి. ఇలా చేయడం వల్ల మరక ఇట్టే పోతుంది. ఒక నిమ్మకాయ ముక్కను మరకపై రుద్దడం వల్ల ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది ఫ్యాబ్రిక్ రంగును కూడా సంరక్షిస్తుంది. □

